క్లుప్తంగా

వాల్మీకుల మనోభావాలను దెబ్బతీసిన టీడీపీ

కర్నూలు(అర్బన్): తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా బీటీ నాయుడును తొలగించి అగ్ర కులానికి చెందిన తిక్కారెడ్డికి ఇవ్వడంపై వాల్మీకుల మనోభావాలను దెబ్బతిన్నాయని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్రా ఈశ్వరయ్య ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక బీసీ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇలా ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. జిల్లా అధ్యక్షుడి మార్పు విషయంలో తెలుగుదేశం పార్టీ తప్పటడుగు వేసిందని, పార్టీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. సమావేశంలో నాయకులు కుంపటి కృష్ణయ్య, మద్దిలేటి, జగన్, నాగరాజు, సురేష్, ప్రసాద్, రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడుతా

కర్నూలు(సెంట్రల్): కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం బలపరుస్తున్న తనను పాణ్యం ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని సీపీఎం పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్ అన్నారు. మంగళవారం ఆయన మార్కెట్ యార్డులో హమాలీలు, రైతులతో సమావేశమై పాణ్యం నియోజకవర్గం నుంచి ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు టి.రాముడు, ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిని గెలిపించండి..

సీపీఎం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్‌ని గెలిపించేందుకు కార్మికులు కృషిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీసభ్యుడు కె.ప్రభాకరరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఏపీ వేర్‌హౌస్‌లో జరిగిన హమాలీ యూనియన్ కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు కార్యక్రమంలో నాయకులు ఆర్.నరసింహులు, జయన్న పాల్గొన్నారు.

జి.పుల్లయ్య ఎంబీఏ విద్యార్థుల ప్రతిభ

కర్నూలు సిటీ: జి.పుల్లయ్య ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన ఎంబీఏ విద్యార్థులు నంద్యాలలోని శ్రీరామకృష్ణ పీజీ కాలేజీలో నిర్వహించిన 25వ నేషనల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ మీట్–2024లో ప్రతిభ కనబరిచారు. ఈ నేపథ్యంలో ఆ విద్యార్థులను మంగళవారం కాలేజీలో ప్రిన్సిపాల్ డా.సి శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించి మాట్లాడారు. ఆరు విభాగాల్లో జరిగిన పోటీల్లో నాలుగు విభాగాల్లో బహుమతులు తమ కాలేజీకి చెందిన విద్యార్థులు సాధించారన్నారు. కార్యక్రమంలో కాలేజీ డీన్ అడ్మిన్ డా.ఎం గిరిధర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


వంట గ్యాస్ ప్రమాదాలపై అవగాహన



గ్యాస్ ప్రమాదాలపై డెమో నిర్వహించి మహిళలకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

కర్నూలు: ఇంట్లో వంట చేసేటప్పుడు గ్యాస్ ప్రమాదం జరిగితే ఎలా ఆర్పివేయాలి..సురక్షితంగా ఎలా బయటపడాలని అనే విషయంపై అగ్నిమాపక శాఖ అధికారులు మహిళలకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి చిన్నబజారి ఆధ్వర్యంలో కర్నూలు చాణక్యపురి కాలనీలోని సమీరా హిల్స్ అపార్ట్‌మెంట్ వద్ద అగ్నిప్రమాదాల నివారణపై డెమో నిర్వహించారు. తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆ శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది నరసింహులు, వెంకటేశ్వర్లు, రంగస్వామి, జయరాముడు, రామాంజనేయులు పాల్గొన్నారు.

రేపటి నుంచి నామినేషన్ల స్వీకరణ



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి భార్గవ్‌తేజ

కర్నూలు (టౌన్) : కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి ఈనెల 18 నుంచి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని రిటర్నింగ్ అధికారి భార్గవ్‌తేజ స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం స్థానిక నగరపాలక కార్యాలయంలోని తన చాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ ఈనెల 25 వ తేదీ వరకు ఉంటుందన్నారు. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని చెప్పారు. అయితే, వాటిని దాఖలు పరిచే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 26 వ తేదీన నామినేషన్ల పరిశీలన, 29 వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు. ఇప్పటికే నామినేషన్ల స్వీకరణకు సంబంధించి నగరపాలక కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అక్కడ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చన్నారు.

టీడీపీ పేదలను పట్టించుకోదు

- వైఎస్సార్‌సీపీ పాలనలోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం
- ఎన్నికల ప్రచారంలో పార్టీ కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్



గడపగడపకు ఇంతియాజ్ కార్యక్రమంలో ఓటు అభ్యర్థిస్తున్న కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి



కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న కర్నూలు నగర ఆటో డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు

కర్నూలు (టౌన్): '14 సంవత్సరాలు సీఎంగా పనిచేసిన తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఏనాడూ పేదలను పట్టించుకోలేదు. ఆయనను మరోసారి ఓటుతో గుణపాఠం చెబుదా'మని వైఎస్సార్‌సీపీ కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి ఏఎండీ ఇంతియాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం రాత్రి స్థానిక 9వ వార్డులో మాజీ ఎమ్మెల్యే, కర్నూలు పార్లమెంట్ డిప్యూటీ రీజనల్ కో ఆర్డినేటర్ ఎస్వీ మోహన్‌రెడ్డితో కలసి ఇంతియాజ్ గడపగడపకు ఇంతియాజ్ కార్యక్రమం నిర్వహించారు. వార్డు పరిధిలోని తెలుగు గేరి, గఫార్ వీధి, సలాం ఖాన్ వీధి తరతర ఏరియాల్లో ఇంటింటికీ వెళ్లి జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి అండగా నిలబడాలని ఓటర్లను అభ్యర్థించారు. చిరు వ్యాపారులతో మాట్లాడి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. జగనన్న పాలనలోనే బడుగు, బలహీన వర్గాలతో పాటు ఉన్నత వర్గాల్లోని పేదలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆయా వర్గాలు ఆర్థికంగా వెనుకబడటంతో పాటు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. చంద్రబాబుది ప్రచార యావ తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కర్నూలు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట లాంటిదన్నారు. ఏదైనా అభివృద్ధి జరిగిందంటే తమ ప్రభుత్వ హయాంలోనే అని అన్నారు. జగనన్న సంక్షేమ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్‌ను, కర్నూలు పార్లమెంటు అభ్యర్థి బీవై రామయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు స్థానిక కార్పొరేటర్ టి.పుల్లమ్మ, నవీన్, మజీద్ ఖాన్, ఫారజ్ ఫతే ఖాన్, బాబు, శంకర్, మహేష్, షేట్, షబ్బీర్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ప్రకటించిన ఆటో డ్రైవర్స్ యూనియన్

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కర్నూలు నగర ఆటో డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. స్థానిక నరసింగరావుపేటలోని పార్టీ నగర కార్యాలయంలో కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్‌ను కలిసి ఎన్నికల్లో మీ గెలుపునకు కృషి చేసామన్నారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. ధనవంతులకు మేలు చేయడమే లక్ష్యంగా నాడు బాబు పాలన సాగిందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్లను వాహనమిత్ర ద్వారా ఆదుకున్నారన్నారు. ఈ సాయం కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌ను సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సీహెచ్ మద్దయ్య, ఎస్సీ సెల్ నాయకులు రైల్వే ప్రసాద్, కార్పొరేటర్లు కృష్ణకాంత్, షేక్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పన్ను చెల్లింపు కౌంటర్లు పనిచేస్తాయి

కర్నూలు (టౌన్) : శ్రీరామ నవమి పర్వదినమైన బుధవారం రోజు కూడా నగరపాలక కార్యాలయంలో ఆస్తి పన్ను చెల్లింపు కౌంటర్లు పనిచేస్తాయని నగరపాలక మేనేజర్ చిన్నరాముడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెలాఖరు లోపు 2024–2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏకమొత్తంలో పన్ను చెల్లించే పన్నుదారులకు ప్రభుత్వం 5 శాతం రాయితీ కల్పించిందన్నారు.

తొలిసారిగా స్కోరింగ్ బెలూన్ యాంజియోప్లాస్టీ

కర్నూలు(హాస్పిటల్): కర్నూలులోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో తొలిసారి ఓ రోగికి స్కోరింగ్ బెలూన్ యాంజియోప్లాస్టీ నిర్వహించినట్లు ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ నాగేంద్రప్రసాద్ తోట తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. 'జిల్లాలోని కొండాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి ఓంకారం సత్యనారాయణరాజు దీర్ఘకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. వారానికి మూడుసార్లు డయాలసిస్ చేయించుకోవాల్సి ఉంది. ఆయన గుండె కండరాలకు తగినంత ఆక్సిజన్‌తో కూడిన రక్తసరఫరా కాకపోవడంతో ఆయాసంతో ఇబ్బంది పడుతున్నాడు. ఈ నేపథ్యంలో సత్యనారాయణరాజుకు తొలుత డయాలసిస్ చేసి.. ఆ తర్వాత స్కోరింగ్ బెలూన్ యాంజియోప్లాస్టీ ఆపరేషన్ విజయవంతంగా చేసి గుండె కండరాలకు రక్తసరఫరా పూర్తిగా పునరుద్ధరించి' నట్లు డాక్టర్ వెల్లడించారు.

బాబు అధికారంలోకొస్తే కరువు తాండవమే

- వైఎస్సార్‌సీపీతోనే అందరికీ న్యాయం
- వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బ్రహ్మానందరెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డి



ఎన్నికల ప్రచారంలో కాటసాని రాంభూపాల్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డి

కల్లూరు: చంద్రబాబు అధికారంలోకొస్తే రాష్ట్రంలో కరువు తాండవమేనని వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం కల్లూరు మండలంలోని సల్కాపురం, ఎ.గోకులపాడు, కె.మార్కాపురం, పెద్దకొట్టాల, పుసులూరు గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. వారికి ఆయా గ్రామాల ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటికి వెళ్లి మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2014 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో జతకట్టి మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకొచ్చిన చంద్రబాబు తన ఐదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని దుయ్యబట్టారు. చంద్రబాబు మోసాలను తెలుసుకున్న ప్రజలు 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్ మోన్‌రెడ్డికి అండగా నిలిచారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే కరోనా మహమ్మారితో ఆర్థిక ఇబ్బందులు తలెత్తినా పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99శాతం అమలు చేశామన్నారు. ఈ ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా గ్రామ/వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌లను ఏర్పాటు చేసి ప్రజల ఇంటి ముంగిటకే అన్ని సేవలు తీసుకొచ్చారని తెలిపారు. అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలు అందించామని చెప్పారు. గత టీడీపీ పాలనకు ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనకు తేడాను గమనించి ఓటు వేయాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వస్తే మళ్లీ జన్మభూమి కమిటీలు వస్తాయని, పేద ప్రజలకు న్యాయం జరగదన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో పేదలకు న్యాయం జరగడంతో పాటు వారి జీవన ప్రమాణాలు మెరుగయ్యాయని తెలిపారు. ప్రజల కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 330 సార్లు బటన్ నొక్కారని, సార్వత్రిక ఎన్నికల్లో మీరు రెండు సార్లు బటన్ నొక్కాలని కోరారు. అసెంబ్లీకి ఒకటి, పార్లమెంట్‌కు ఒకటి రెండు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బోయ శారద, కార్పొరేటర్లు లక్ష్మీకాంతరెడ్డి, శ్వేతారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, శీను, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణం చూద్దాం రారండి



లలితా పీఠంలో ఉత్సవాలకు సిద్ధం చేస్తున్న దృశ్యం



విద్యుత్ దీపాలంకరణలో బళ్లారి చౌరస్తా అభయాంజనేయస్వామి ఆలయం

- నేడు శ్రీరామ నవమి
- సీతారాముల కల్యాణోత్సవాలకు ముస్తాబైన ఆలయాలు

కర్నూలు కల్చరల్: శ్రీరామ నవమి వేడుకలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. పండుగను పురస్కరించుకుని బుధవారం అభిజిత్ లగ్న ఘడియల్లో సీతారాముల కల్యాణం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సీతారామ, ఆంజనేయ స్వామి ఆలయాల్లో వేడుకల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రీరాముడి జన్మదినాన్ని ప్రజలు పండుగగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇదే రోజును పరమ పవిత్రంగా భావించి సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు.

☛ శ్రీ సీతారామ కల్యాణమహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో వీఆర్ కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించనున్నారు. ఉదయం 11.45 గంటలకు డాక్టర్ మంకాల భానుప్రకాష్ శర్మ పురోహిత ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహోత్సవం, సాయంత్రం 6 గంటలకు స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం, పల్లకీ సేవ నిర్వహించనున్నారు. ధార్మిక ప్రసంగీకులు కళ్లే వేణుగోపాల శర్మ ప్రసంగించనున్నారు.

☛ ఇస్కాన్ ఆధ్వర్యంలో భగీరథ కాంప్లెక్స్‌లోని పూరి జగన్నాథ మందిరంలో సాయంత్రం 7 గంటలకు సీతారామ లక్ష్మణ హనుమ అర్చామూర్తులకు మహా శంకాభిషేకం, 56 రకాల ఆహార పదార్థాలతో చప్పన్ భోగ, ప్రత్యేక ప్రవచన కార్యక్రమాలు జరగనున్నాయి.

☛ నెహ్రూనగర్‌లోని సత్యసాయి మందిరంలో సాయంత్రం 5.30 గంటలకు సర్వధర్మ స్థూపం వార్షికోత్సవం, సాయంత్రం 5 గంటలకు సీతారాముల కల్యాణం, పల్లకీ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

☛ కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సంకల్‌బాగ్‌లోని హరి హర క్షేత్రంలో ఉదయం 9గంటలకు సీతారామకల్యాణోత్సవం నిర్వహించనున్నారు.

☛ బీక్యాంప్ అరోరా నగర్‌లోని రాజరాజేశ్వరి దేవి ఆలయంలో 10.30 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం, 6.30 పల్లకీ సేవ జరుగుతుంది.

☛ వీఆర్ కాలనీలోని చిన్మయ మిషన్ చిన్మయ ప్రభవాళి, సూర్యనారాయణ స్వామి ఆలయం, బుధవారపేట ఈశ్వర ఆంజనేయ స్వామి ఆలయం

☛ బళ్లారి చౌరస్తాలోని అభయాంజనేయస్వామి ఆలయం, కొత్తపేట, శ్రీరామనగర్‌లోని సీతారామాంజనేయ స్వామి ఆలయం, అశోక్‌నగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం, ఓల్డ్‌సిటీలోని లలితా పీఠంలో వేడుకలు నిర్వహించనున్నారు.

రాంబొట్ల ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు

☛ ఓల్డ్‌సిటీలోని రాంబొట్ల ఆలయంలో శ్రీ సీతారామ కల్యాణోత్సవానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఆలయం చాలా పురాతనమైంది. చారిత్రక నేపథ్యం ఉంది. ఉదయం 7.30 గంటలకు శ్రీరాముల వారి జననం, లాలిసేవ, ఉదయం 9 గంటల నుంచి శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం, అన్నప్రసాద వితరణ, 18వ తేదీ సీతారాముల పట్టాభిషేకం, 19వ తేదీన సాయంత్రం 5 గంటలకు సీతారాముల దివ్య మంగళ రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ నగరూరి దీప్తి వెల్లడించారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

- పార్టీ జిల్లా అధ్యక్షురాలు సిట్రా సత్యనారాయణమ్మ



వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేస్తున్న జిల్లా అధ్యక్షురాలు సిట్రా సత్యనారాయణమ్మ

కర్నూలు (టౌన్) : పేదలకు న్యాయం జరగాలంటే మళ్లీ జగనన్నే సీఎం కావాలని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షురాలు సిట్రా సత్యనారాయణమ్మ అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక 25 వ వార్డు పరిధిలోని దేవనగర్, కోట్ల జంక్షన్ ఏరియాల్లో పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రామక్రిష్ణతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. కర్నూలు మరింత అభివృద్ధి చెందాలంటే కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్, పార్లమెంటు అభ్యర్థి బీవై.రామయ్యకు ఓటు వేయాలన్నారు. 14 ఏళ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు పేదలకు ఒక్క మంచి పథకం అమలు చేయలేదన్నారు. ఎల్లో మీడియాలో ప్రచారం తప్పా.. చేసింది శూన్యమన్నారు. 2019 ఎన్నికల ముందు జగనన్న పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారన్నారు. వృద్ధులకు, వితంతువులు, దివ్యాంగులకు ఠంఛన్‌గా పింఛన్ అందజేస్తున్నారన్నారు. సీనియర్ నాయకులు గడ్డం రామక్రిష్ణ మాట్లాడుతూ ఐదేళ్ల వైస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. ఇది కొనసాగాలంటే మళ్లీ జగనన్నను గెలిపించుకుందామని పిలుపు నిచ్చారు.

వైఎస్‌జగన్‌తోనే సంక్షేమ పాలన సాధ్యం

సి.బెళగల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ కర్నూలు ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య అన్నారు. మంగళవారం సి.బెళగల్ మండలం కొత్తకోట గ్రామంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ, కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, మాజీ ఎమ్మెల్యేలు కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, మణిగాంధీతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే సేవలు అందించారని చెప్పారు. ఈ సేవలు ఇలానే కొనసాగాలంటే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రచారం చేస్తోందని, గతంలో ఇచ్చిన సూపర్ 600 హామీలను తుంగలో తొక్కిన విషయాన్ని మరిచిపోవద్దని సూచించారు. టీడీపీ కూటమి సభ్యులకు బుద్ధి చెప్పాలని కోరారు.

ఆశీర్వదించండి

కోడుమూరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని.. తనను గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ కోరారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఎంపీపీ బొంతల మునెప్ప, కర్నూలు, గూడూరు జెడ్పీటీసీ సభ్యులు ప్రసన్నబాబు, మౌలాలి, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యులు శోభారాణి, మణిమోహన్‌రెడ్డి, నడిపి సోమన్న, పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, నాయకులు తులసిరెడ్డి, రవీంద్రరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గోపాల్‌రెడ్డి, మాజీ చైర్మన్ సీబీ గోవింద రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డాక్టర్ పెంచలయ్య

కర్నూలు (టౌన్) : ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సోషల్ డెవలప్‌మెంట్ స్పెషలిస్టు డాక్టర్ పెంచలయ్య అన్నారు. మంగళవారం స్వీప్ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక 167 నుంచి 175 వరకు ఉన్న పోలింగ్ స్టేషన్ల పరిధిలో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీప్ (సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్, ఎలక్ట్రోరొల్ పార్టిసిపేషన్) ఆధ్వర్యంలో నగరంలోని ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వచ్చే నెలలో ఎన్నికల కమిషన్ నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల్లో మనందరం ఓటు వేసి ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకుందామన్నారు. కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, బూత్ లెవల్ ఆఫీసర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటి సమస్య రానీయొద్దు

- కల్లూరు మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ బోయ శారద



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బోయ శారద

కల్లూరు: వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ బోయ శారద అధికారులకు సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు శాఖల వారిగా ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. గ్రామాల్లో నీటి సమస్యలను ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.. అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేలా చూడాలన్నారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండడంతో మండలంలోని యాపర్లపాడు, కె.మార్కాపురం, పెద్దకొట్టాల, సల్కాపురం, నెరవాడ, ఎ.గోకులపాడు గ్రామాల్లో నీటి సమస్య వచ్చే అవకాశం ఉందని.. తగిన చర్యలు తీసుకుంటామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాది (ఏప్రిల్) నుంచి దినసరి వేతనం రూ. 272 నుంచి రూ. 300 పెంచినట్లు ఏపీఓ మద్దేశ్వరమ్మ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పని చేస్తే కూలీలకు పూర్తి వేతనం వస్తుందన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం 5.30 గంటలకు ఉపాధి కూలీలు పనులకు వచ్చేలా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలని కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ శైలేష్ కుమార్ అన్నారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా ఎక్కువగా పళ్ల రసాలు, మజ్జిగ, ద్రావణాలు తీసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రంగా ఉన్న సమయంలో బయటకు రాకుండా ఉండాలన్నారు. అత్యవసరంగా బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు తీసుకెళ్లాలన్నారు. సర్వసభ్య సమావేశానికి విద్యుత్‌శాఖ అధికారులు హాజరుకావడం లేదని పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీవీ రణమూర్తి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఏపీఎన్‌జీఓ కర్నూలు నగర కార్యదర్శిగా రామకృష్ణ



నూతన కార్యవర్గ సభ్యులను అభినందిస్తున్న అధ్యక్ష, కార్యదర్శులు వెంగళ్‌రెడ్డి, జవహర్‌లాల్, నగర శాఖ అధ్యక్షుడు ఎంసీ కాశన్న

కర్నూలు(అగ్రికల్చర్): ఏపీఎన్‌జీఓ అసోసియేషన్ కర్నూలు నగర శాఖ కార్యదర్శిగా ఎం.రామకృష్ణ నియమితులయ్యారు. మంగళవారం జిల్లా కోర్టు సమీపంలోని ఎన్‌జీఓ భవన్‌లో నగర శాఖ కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు ఎంసీ కాశన్న అధ్యక్షతన జరిగింది. ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు వీసీహెచ్ వెంగళ్‌రెడ్డి, వి.జవహర్‌లాల్,కేసీహెచ్ కృష్ణుడు పర్యవేక్షణలో ఖాళీ అయిన స్థానాల్లో కో–ఆప్షన్ పద్ధతిలో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. స్టేట్ ఆడిట్ జిల్లా కార్యాలయంలో సీనియర్ ఆడిట ర్‌గా పనిచేస్తున్న రామకృష్ణను నగర శాఖ కార్యదర్శి స్థానంలో నియమించారు. అలాగే జాయింట్ సెక్రటరీగా కర్నూలు సర్వజన వైద్యశాలలో సీనియర్ అసిస్టెంటుగా పని చేస్తున్న రాజశేఖర్, వ్యవసాయ శాఖలో సీనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్న నాగకిషోర్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గసభ్యులను జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, నగర శాఖ అధ్యక్షుడు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమానికి పరిశీలకుడిగా జిల్లా శాఖ సంయుక్త కార్యదర్శి చిరంజీవి వ్యవహరించారు.

21న బాల వికాస పాఠశాలల జిల్లా వార్షికోత్సవం

కర్నూలు కల్చరల్: సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన బాల వికాస పాఠశాలల జిల్లా వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు ఎం.డి.వి.జోగయ్య శర్మ తెలిపారు. ఉదయం 10 గంటలకు బుధవార పేట కేశవ మెమోరియల్ పాఠశాలలో గుమ్మితం తాండ, కన్నమడకల, డి.బెళగల్, కుంకనూరు పాఠశాలల వార్షికోత్సవం జరుగుతుందని పేర్కొన్నారు. కర్నూలు ఇస్కాన్ మందిరం రఘునందన సేవక దాసు, లలితా పీఠం పీఠాధిపతి మేడా సుబ్రహ్మణ్యం అతిథులుగా హాజరు కానున్నట్లు మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక

కల్లూరు: ఓర్వకల్లు మండలం గుట్టపాడు గ్రామానికి చెందిన 30 కుటుంబాలు మంగళవారం రాత్రి టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. గుట్టపాడు గ్రామానికి చెందిన లక్ష్మీకాంతరెడ్డి, పెద్ద సుంకిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన చిన్నస్వామిరెడ్డి, ట్రాక్టర్ రాముడు, తొప్పెట స్వాములు (టీడీపీ వార్డు సభ్యుడు), మద్దిలేటి, మల్లయ్య, అయ్యన్న, అక్బర్ వలి, చాకలి విజయ్, చిన్నసుంకన్న (టీడీపీ వార్డు సభ్యుడు) చేరారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.